క్లుప్తంగా

ప్రపంచ ఆహార దినోత్సవం

బొమ్మలరామారం : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ప్రపంచ ఆహార దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ డీఎంహెచ్ఓ శిల్పిని హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యురాలు సుమలత,, డాక్టర్ హర్ష, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తడి, పొడి చెత్తను వేర్వేరుగా ఇవ్వాలి

భువనగిరిటౌన్ : తడి, పొడి చెత్తను వేరు చేసి ఇంటి వద్ద కు వచ్చే పారిశుద్ధ్య కార్మికులకు ఇవ్వాలని మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డుల్లో మున్సిపల్ కమిషనర్ పి.రామాంజులరెడ్డితో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా పలు సమస్యలు గుర్తించి వెంటనే ఆ సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పనుల నాణ్యత పరిశీలన

మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డులలో చేపట్టిన పలు అభివృద్ధి పనుల నాణ్యత ప్రమాణాలను బుధవారం క్వాలిటి కంట్రోల్ అధికారులు పరిశీలించారు.

ఉచిత శిక్షణను వినియోగించుకోవాలి



కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

మోత్కూరు : హైదరాబాద్‌లోని యశోద ఆస్పత్రి వారి యశోద ఫౌండేషన్ ఆధ్వర్యంలో మూడు నెలల పాటు వివిధ రంగాల్లో ఇవ్వనున్న ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని నిరుద్యోగ యువతీ యువకులు వినియోగించుకోవాలని ఇండియన్ రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ జి.లక్ష్మీనర్సింహా రెడ్డి కోరారు. బుధవారం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, యశోద ఫౌండేషన్, పాటిమట్ల రాజమాత ఫౌండేషన్, ప్రజా భారతి, అభినయ కళా సమితి ఆధ్వర్యంలో బుధవారం ఉచిత శిక్షణపై అవగాహన కల్పించారు. అనంతరం ఉచిత శిక్షణకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. 8106745673, 8790361631 నంబర్లను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యశోద ఫౌండేషన్ మేనేజర్ శంకర్, ఎస్ఐ నాగరాజు, రాజమాత ఫౌండేషన్ అధ్యక్షులు ఉదయ్‌రెడ్డి, ఉపాధ్యక్షులు మనోజ్‌రెడ్డి, ప్రజా భారతి అధ్యక్షులు డి.అరవిందరాయుడు, అభినయ కళా సమితి ఉపాధ్యక్షులు డి.సతీష్, దేవా, జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు ఎస్.భాస్కరాచారి, డాక్టర్ మధు పాల్గొన్నారు.

జాగృతి డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

భువనగిరి : పట్టణంలోని జాగృతి డిగ్రీ కళాశాలలో బుధవారం ఎంఎస్ఎన్ ఫార్మా కంపెనీ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించారు. జాబ్ మేళాకు 42 మంది విద్యార్థులు హాజరు కాగా 14 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. అనంతరం ఎంపికైన వారికి నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు శ్రీనివాస్, రాజు, కళాశాల కెమిస్ట్రి డిపార్టుమెంట్ హెచ్ఓడి ఎల్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఐఎన్‌టీయూసీని బలోపేతం చేయాలి

చౌటుప్పల్ : ఐఎన్‌టీయూసీని మరింత బలోపేతం చేయాలని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ రామచంద్రం అన్నారు. పట్టణ కేంద్రంలోని రాజీవ్ స్మారక భవనంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం ఐఎన్‌టీయూసీ నూతన అధ్యక్షుడిగా చామట్ల శ్రీనివాస్‌ను నియమిస్తూ నియామకపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో నాయకులు ఎస్‌కె.బడేసాబ్, శామకూర రాజయ్య, కంచర్ల జంగయ్య, కడవేరు వెంకటేశం, సుక్క కృష్ణ, రమేష్ పాల్గొన్నారు.

ఐఎన్‌టీయూసీకి ఇద్దరు మండల అధ్యక్షులు

సంస్థాన్ నారాయణపురం: ఐఎన్‌టీయూసీ మండల అధ్యక్షులుగా ఇద్దరి నియమించారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆదేశాల మేరకు ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బోయ రామచందర్, నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎస్‌కె బడేసాహెబ్‌లు బుధవారం మండల కేంద్రానికి చెందిన చెక్క నర్సింహకు ఐఎన్‌టీయూ మండల అధ్యక్షుడిగా నియామక పత్రం అందజేశారు. ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రకాష్, జిల్లా అధ్యక్షుడు సుడుగు జీవన్‌రెడ్డిలు మండలంలోని చిమిర్యాల గ్రామానికి చెందిన దొల గణేష్‌కు ఎన్‌టీయూసీ మండల అధ్యక్షుడిగా నియామక పత్రం అందజేశారు. ఇద్దరిలో ఎవరు ఐఎన్‌టీయూసీ మండల అధ్యక్షుడనేది తెలియక కాంగ్రెస్ కార్యకర్తలు అయోమయానికి గురివుతున్నారు.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

భూదాన్‌పోచంపల్లి : ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలో నిర్వహించిన ఆ పార్టీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు ప్రసాదం విష్ణు, కోట రాంచంద్రారెడ్డి, మంచాల మధు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

- బేగంపేట వాగుపై పూర్తికాని హైలెవల్ బ్రిడ్జి పనులు
- పదిహేను రోజులుగా వాగులో పారుతున్న గోదావరి జలాలు
- వరద ఉధృతికి కొట్టుకుపోయిన తాత్కాలిక రోడ్డు
- రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్న ప్రజలు

వాగు దాటేదెలా..?



బేగంపేట వాగులో పారుతున్న గోదావరి జలాలు

రాజాపేట : మండలంలోని రేణికుంట – బేగంపేట గ్రామాల మధ్య గల వాగు గత పదిహేను రోజులుగా ఉధృతంగా ప్రవహిస్తోంది. తుర్కపల్లి మండలం గంధమల్ల చెరువు నుంచి గోదావరి జలాలు వస్తుండడంతో వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. అయితే వాగుపై హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తికాకపోవడంతో ప్రయాణికుల సౌకర్యార్థం వాగులో ఏర్పాటు చేసిన తాత్కాలిక రోడ్డు గోదావరి జలాల ఉధృతికి వాగులో వేసిన కొట్టుకుపోయింది. దీంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. బేగంపేట, చల్లూరు, రేణికుంట గ్రామాల ప్రజలు మండల కేంద్రానికి రావాలన్నా, పోవాలన్నా వీలు లేకుండా పోయింది. మండల కేంద్రం నుంచి బేగంపేట మీదుగా వెళ్లే బస్సులు సైతం రావడం లేదు. మండల కేంద్రంలోని పాఠశాలలకు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగులు, వివిధ వ్యాపారాల కోసం వెళ్లే వ్యాపారులు నానా ఇబ్బందులు పడుతున్నారు.

రైతులకు తప్పని తిప్పలు

వాగుకు ఇరువైపులా ఉన్న రేణికుంట, బేగంపేట గ్రామాలకు చెందిన రైతులు తమ వ్యవసాయ పొలాలకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారు. పలువురు రైతులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వాగు దాటుతున్నారు. మరికొంత మంది గంధమల్ల లేదా పొట్టిమర్రి గ్రామాల మీదుగా తిరిగి వస్తున్నారు. దీంతో 12 కిలోమీటర్లు దూరం అదనంగా ప్రయాణం చేయాల్సి వస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పూర్తికాని బ్రిడ్జి పనులు

రెండేళ్ల క్రితం బేగంపేట వాగుపై హైలెవల్ వంతెన నిర్మాణానికి ఎస్‌డీఎఫ్ నుంచి రూ.9.5కోట్లు మంజూరయ్యాయి. నిధులు మంజూరై రెండేళ్లవుతున్న నేటికీ బ్రిడ్జి పనులు పూర్తికాలేదు. ఇప్పటికీ వంతెన పనులు పిల్లర్ల దశలోనే ఉన్నాయి. పనులు నత్తనడకన సాగుతుండడంతో వాగుకు ఇరువైపులా ఉన్న ఆయా గ్రామాల ప్రజలు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి వాగుపై తాత్కాలిక రోడ్డు ఏర్పాటు చేయడంతో పాటు హైలెవల్ బ్రిడ్జి పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని పరిసర గ్రామస్తులు, రైతులు, విద్యార్థులు కోరుతున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం



మండల కేంద్రంలో టైలరింగ్ చేస్తు జీవనోపాధి పొందుతున్నాను. బేగంపేట వాగు ప్రవహిస్తుండడంతో రాకపోకలు నిలిచిపోయాయి. నిత్యం మండల కేంద్రానికి వెళ్లాంటే గంధమల్ల మీదుగా తిరిగి వెళ్లాల్సి వస్తోంది. నాలుగు కిలోమీటర్ల ప్రయాణంతో మండల కేంద్రానికి చేరుకునేది. ఇప్పుడు 12 కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సి వస్తుండడంతో ఇబ్బందులు పడుతున్నాం.

– పెంట ఆంజనేయులు, బేగంపేట

బ్రిడ్జి పనులు పూర్తి చేయాలి



నా వ్యవసాయ బావి వాగు అవతల బేగంపేట వైపు ఉంది. బావివద్దకు వెళ్లాలంటే ప్రవహిస్తున్న వాగు నుంచే ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వెళ్తున్నాను. పంట పొలానికి ఎరువుల బస్తాలు తీసుకెళ్లాలంటే ఇబ్బందిగా ఉంది. వాగుపై తాత్కాలిక రోడ్డు ఏర్పాటు చేయడంతో పాటు హైలెవల్ బ్రిడ్జి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతున్నాం.

– బొద్దుల చంద్రయ్య, రైతు, రేణికుంట

మంచినీటి సహాయకులకు శిక్షణ



మంచినీటి సహాయకులకు అవగహన కల్పిస్తున్న అధికారులు

బీబీనగర్: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మిషన్ భగీరథ, ఆర్‌డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీల్లో పనిచేసే మంచినీటి సహాయకులకు బుధవారం శిక్ష ణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీల్లో తాగునీటి సరఫ రాలో ఎలాంటి లోటుపాట్లు లే కుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. నీటి వినియోగం, నాణ్యత, సరఫరా ఎలా చేయాలని, వాటర్ ట్యాంకుల శుభ్రత అంశాలపై అవగాహ న కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీ నివాస్‌రెడ్డి, గ్రిడ్ డీఈఈ బాలమణి, అరుణ, ఆర్‌డబ్ల్యూస్ ఏఈ ప్రవళిక, గ్రిడ్ ఏఈ స్వాతి, ఎంపీఓ మజీద్, సూపరింటెండెంట్ హరిశివకుమార్ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : వాటర్ మెన్‌లు శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని మండల నోడల్ అధికారి జ్యోతి కుమార్ అన్నారు.మండల పరిషత్ కార్యాలయంలో వాటర్ మెన్‌లకు జల్ జీవన్ మిషన్ ద్వారా నాలుగు రోజుల పాటు నిర్వహించే శిక్షణ తరగతులను బుధవారం ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాజా త్రివిక్రమ్, డీఈఈ ప్రశాంత్ కుమార్, ఏఈఈఈ శిల్ప, సుప్రియ, ట్రైనర్స్ రాజన్న, లలిత పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిది తుగ్లక్ పాలన

- మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునిత



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునిత

బొమ్మలరామారం : సీఎం రేవంత్‌రెడ్డిది తుగ్లక్ పాలనని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునిత అన్నారు.మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో శాంతి భద్రతలు కరువయ్యాయన్నారు. మహిళలకు భద్రత లేకుండా పోయిందన్నారు. సీఎం రేవంత్ నిర్వాకంతో వికారాబాద్ అడవిలో 12లక్షల చెట్లకు ముప్పుపొంచి ఉందన్నారు. దామగుండం పేరును దమనగాండం చేస్తున్నారని ఆరోపించారు. అద్దెలు చెల్లించక గురుకులాలకు తాళాలు పడుతున్నా ప్రభుత్వం మొద్దు నిద్రలోనే ఉందన్నారు. విద్యార్థుల భవిష్యత్‌ను అంధకారంలోకి నెడుతున్నారన్నారు. కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి తిరోగమనం పడుతుందన్నారు. ప్రజలే ఈ దుర్మార్గపు పాలనకు అంతం పలుకుతారన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కుషంగల సత్యనారయణ, మాజీ వైస్ ఎంపీపీ గౌడుగు శోభ చంద్రమౌళి,పీఏసీఎస్ చైర్మెన్ గూదే బాల్ నర్సింహ్మ, మండల పార్టీ అధ్యక్షులు పోలగొని వెంకటేష్ గౌడ్, మన్నె శ్రీధర్,పూడూరి నవీన్ గౌడ్, వెంకటేష్ గౌడ్,గణేష్, మహేష్ గౌడ్, ప్రభాకర్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను ప్రజలకు వివరించాలి



సంస్థాన్‌నారాయణపురం : మాట్లాడుతున్న గంగడి మనోహర్‌రెడ్డి



భూదాన్‌పోచంపల్లి : సభ్యత్వం అందజేస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్

సంస్థాన్ నారాయణపురం : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ గంగడి మనోహర్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంపై నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో పార్టీ నియోజకవర్గ కన్వీనర్ దూడల భిక్షం, పార్టీ మండల అధ్యక్షుడు సుర్వి రాజు, దేవందర్, భాస్కర్ నర్సింహ, జక్కర్తి భిక్షం, సంపతి సుధాకర్‌రెడ్డి, ఉష్కాగుల గిరిబాబు, వెంకటేష్, కోడూరు బీరప్ప, శ్రీను, బద్దం యాదయ్య, జంగయ్య పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తాచాటాలి

భూదాన్‌పోచంపల్లి : స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తాచాటాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ కోరారు. బుధవారం భూదాన్‌పోచంపల్లి మండలం జూలూరులో బీజేపీ నిర్వహించిన సభ్యత్వ నమోదులో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి ఎన్నం శివకుమార్, అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, జిల్లా సభ్యత్వ కన్వీనర్ రాచకొండ కృష్ణ, గుండ్ల రాజుయాదవ్, పల్లెకాడి బసవయ్య, మేకల చొక్కారెడ్డి, గంగదేవి జంగయ్య, నర్సింహరావు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఓట్ల కోసమే ఇందిరమ్మ కమిటీలు

చౌటుప్పల్ : స్థానిక సంస్థల ఎన్నికల ఓట్ల కోసమే రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ కమిటీలు వేస్తుందని బీజేపీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి విమర్శించారు. పట్టణ కేంద్రంలోని పలు వార్డుల్లో బుధవారం నిర్వహించిన బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికీ తిరుగుతూ సభ్యత్వాలను నమోదు చేయించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్, అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్, మున్సిపాలిటీ ఫ్లోర్‌లీడర్ పోలోజు శ్రీధర్‌బాబు, పట్టణ అధ్యక్షుడు కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, గుజ్జుల సురేందర్‌రెడ్డి, ముత్యాల భూపాల్‌రెడ్డి, ఆలె చిరంజీవి, దాసోజు భిక్షమాచారి, ఉబ్బు భిక్షపతి, కడారి అయిలయ్య, కానుగు శేఖర్, కంచర్ల వెంకట్‌రెడి పాల్గొన్నారు.

మోటకొండూర్ : మండల కేంద్రంలో బుధవారం బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్, జిల్లా జనరల్ సెక్రటరీ ఉట్కూర్ అశోక్, తండ కృష్ణ, చిర్ర రవీందర్, తిరుమల రెడ్డి, అశోక్, నాగరాజు, సతీష్, పాల్గొన్నారు.

వలిగొండ : మండల కేంద్రంలో బుధవారం బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పట్నం కపిల్, దంతూరి సత్తయ్య, బచ్చు శ్రీనివాస్, లింగస్వామి, మారోజు అనిల్, వెంకటేశం పాల్గొన్నారు.

విధుల్లో చేరిన నూతన ఉపాధ్యాయులు

అడ్డగూడూరు : డీఎస్సీ ఫలితాల్లో ఉపాధ్యాయులుగా ఎంపికైన 21మంది కొత్త ఉపాధ్యాయులు బుధవారం ఎంఈఓ సబితకు జాయినింగ్ ఆర్డర్లు అందజేసి విధుల్లో చేరారు. అనంతరం వారికి కేటాయించిన పాఠశాలలకు వెళ్లి విద్యార్థులకు పాఠాలు బోధించారు.

ఆత్మకూరు(ఎం) : మండలంలో 21 మంది కొత్త ఉపాధ్యాయులు బుధవారం ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈఓ కొత్త మహదేవరెడ్డికి జాయినింగ్ ఆర్డర్‌లను అందచేశారు. అనంతరం వారికి కేటాయించిన పాఠశాలలకు వెళ్లి విధుల్లో చేరారు.

మోత్కూరు : మోత్కూరు మండలానికి 12 మంది నూతన ఉపాధ్యాయులు నియామకమయ్యారని మండల విద్యాధికారి తీపిరెడ్డి గోపాల్‌రెడ్డి బుధవారం తెలిపారు. మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఐదుగురు, పాలడుగు యూపీఎస్‌కు ముగ్గురు, ముశిపట్ల పీఎస్‌కు ఇద్దరు, బుజిలాపురం, పాటిమట్ల పాఠశాలలకు ఒక్కొక్కరు చొప్పున ఎ ఉపాధ్యాయులు విధుల్లో చేరారని తెలిపారు.



అడ్డగూడూరు : జాయినింగ్ ఆర్డర్ అందజేస్తున్న ఉపాధ్యాయులు



రాజాపేట : ఎంఈఓకు జాయినింగ్ ఆర్డర్ అందజేస్తున్న నూతన ఉపాధ్యాయులు

రాజాపేట : డీఎస్సీ ఫలితాల్లో ఉపాధ్యాయులుగా ఎంపికైన వారు బుధవారం విధుల్లో చేరి పాఠాలు బోధించారు. మండలంలో ఎస్జీటీలుగా 26 మంది, స్కూల్ అసిస్టెంట్లుగా 11 మంది బుధవారం విధుల్లో చేరినట్లు ఎంఈఓ చంద రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఆలేరురూరల్ : విద్యార్థులకు చక్కటి విద్యాబోధన అందించాలని ఆలేరు ఎంఈఓ కె.లక్ష్మి అన్నారు. బుధవారం పట్టణం కేంద్రంలో ఎంఈఓ కార్యాలయంలో నూతన ఉపాధ్యాయులకు బుధవారం ప్రొసిడింగ్ ఆర్డర్ కాపీని అందజేశారు. ఆలేరు మండలంలో ఐదుగురు ఎస్జీటీ, ఐదుగురు స్కూల్ అసిస్టెంట్‌లు విధుల్లో చేరారని తెలిపారు. కార్యక్రమంలో టీచర్లు దూడల వెంకటేష్, తరుపతి, ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నా కల నెరవేరింది



రాజపేట మండలంలోని సింగారం గ్రామం మాది. జిల్లాలో జనరల్ కేటగిరిలో 37వ ర్యాంకు సాధించి ఎస్జీటీ పోస్టు సాధించా. మా పక్క గ్రామంలోని పాముకుంట ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విద్యార్థులకు విద్యాబోధన చేస్తుంటే ఎంతో ఆనందంగా ఉంది. నాల కల నెరవేరింది.

– బండారి బాలరాజు, సింగారం

భర్త ప్రోత్సాహంతో సాధించా



డీఎస్సీ ఫలితాల్లో ఎస్జీటీ జిల్లా స్థాయి 4వ ర్యాక్ సాధించాను. కొల్లూరు ప్రాథమిక పాఠశాలకు ఉపాధ్యాయురాలిగా జాయిన్ అయ్యా. నా భర్త ఇచ్చిన ప్రోత్సాహంతో ప్రభుత్వ ఉద్యోగం సాధించాను. టీచర్ జాబ్ సాదించడం ఎంతో సంతోషంగా ఉంది.

–వస్పరి అనిత, కొల్లూరు ప్రాథమిక పాఠశాల

ఎంతో గర్వంగా ఉంది



బొమ్మలరామారం : నాకు చదువు నేర్పిన గురువు ఎంఈఓ శోభారాణి పర్యవేక్షణలో టీచర్‌గా విధులు నిర్వహించడం ఎంతో గర్వంగా ఉంది. ఉపాధ్యాయురాలిగా మెరుగైన సమాజ నిర్మాణానికి నా వంతు కృషి చేస్తా.

– కావటి జ్యోతి, తెలుగు పండిట్, ప్యారారం

చదువుకున్న పాఠశాలలోనే ఉపాధ్యాయుడిగా జాయినయ్యా



అమ్మ, నాన్నలు కూలి పని చేసి చదివించారు. నా భార్య, అన్న, వదినల సహకారం, నేను ఉద్యోగం సాధించా. మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ సోషల్ ఉపాధ్యాయుడిగా జాయిన్ అయ్యాను. ఇదే పాఠశాలలో చదువుకుని ఇక్కడే ఉపాధ్యాయుడిగా జాయిన్ అవ్వడం సంతోషంగా ఉంది.

– మాతంగి అశోక్, ఎస్ఏ సోషల్, జెడ్పీహెచ్ఎస్, మోత్కూరు

మొదటి ప్రయత్నంలోనే ఉద్యోగం వచ్చింది



మొదటి ప్రయత్నంలోనే ఎస్జీటీ పోస్టు సాధించా. ఉపాధ్యాయ వృత్తిపై ఉన్న మక్కువతోనే టీచర్‌గా జాయిన్ అయ్యాను. బోధన వృత్తిలో ఉంటే నిరంతరం విద్యార్థినిగా ఉండొచ్చు. గ్రూప్స్ సాధించడమే నా ధ్యేయం.

– అన్నెపు క్రాంతి, ఎస్‌జీటీ, జెడ్పీహెచ్ఎస్, మోత్కూరు

సంతోషంగా ఉంది



ఆరూర్ పాఠశాలలో ఆర్డర్ కాపీ అంజేస్తున్న భిక్షపతి

వలిగొండ మండలం ఆరూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయుడిగా జాయిన్ అయ్యాను. మాది పోచంపల్లి మండలంలోని పిలాయిపల్లి గ్రామం. మొదటి ప్రయత్నంలోనే ఉద్యోగం రావడం సంతోషంగా ఉంది.

– భిక్షపతి, స్కూల్ అసిస్టెంట్,ఆరూర్

వాటర్‌ప్లాంట్‌ను సద్వినియోగం చేసుకోవాలి



చౌటుప్పల్ రూరల్ : వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న నాయకులు

చౌటుప్పల్ రూరల్: వాటర్‌ప్లాంట్‌ను సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి ఫక్కీరు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని ధర్మాజీగూడెం గ్రామంలో దాతల సహకారంతో బీజేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్‌ను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ గ్రామశాఖ అధ్యక్షుడు గునుగంటి స్వామి, దామోదర్‌రెడ్డి,నాయకులు పగిళ్ళ లింగారెడ్డి,జక్కలి శ్రీశైలం, కృష్ణారెడ్డి, నర్సిరెడ్డి, జాల మల్లేష్,పగిళ్ల కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

మోత్కూరు : మండలంలోని ముశిపట్ల గ్రామ పరిధిలోని మధిర శివనగర్‌లో పారిశ్రామికవేత్త ఎగమాటి అరుణరాంరెడ్డి సహకారంతో నిర్మించిన వాటర్ ప్లాంట్‌ను బుధవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పైళ్ల సోమిరెడ్డి, గుర్రం లక్ష్మీనర్సింహారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పైళ్ల విజయనర్సిరెడ్డి, తండ సత్తయ్య, నాయకులు కేమిడి సైదులు, భువనగిరి నర్సింహ, భువనగిరి సత్తయ్య, బుషిపాక రమేష్, బుషిపాక శ్రీను, సందీప్, కొంతం రాంరెడ్డి, నరేష్, వెంకటయ్య, దశరథరెడ్డి, సోమనర్సయ్య, ప్రశాంత్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు

యాదగిరిగుట్ట:మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు భువనగిరిలోని అగర్వాల్ కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధాహేమేందర్‌గౌడ్ మాట్లాడుతూ ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించడం అభినందనీయమన్నారు.

అనారోగ్యంతో పంచాయతీ కార్యదర్శి మృతి

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని కొత్తగూడెం గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న మహ్మద్ రఫీ(27)అనారోగ్యంతో బుధవారం మృతి చెందాడు. రఫీ మృతదేహాన్ని ఇన్‌చార్జ్ ఎంపీడీఓ నర్సింహ రావు, పంచాయతీ కార్యదర్శులు సందర్శించి నివాళులర్పించారు.

నోట్ బుక్స్ పంపిణీ

చౌటుప్పల్ రూరల్: మండలంలోని జైకేసారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎస్ఆర్ ల్యాబ్ ఆధ్వర్యంలో బుధవారం నోట్‌బుక్స్, స్టేషనరీ వస్తువులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐ.వెంకటేశ్వర్లు, రమాదేవి, జయశ్రీ,మాజీ ఉపసర్పంచ్ బండమీది యమునయాదగిరి తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

రాజాపేట: మండలంలోని కాల్వపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గుంటి కమలమ్మ మృతి ఇటీవల చెందింది. బుధవారం మృతుడి కుటుంబాన్ని మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు పరామర్శించారు. ఆయన వెంట ముకుందారెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని మంత్రికి వినతి

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధి లక్కారం గ్రామంలోని శ్రీరాంనగర్ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆ కాలనీ వాసులు బుధవారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని నల్లగొండలోని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు బి. రామచంద్రం, పి.రాజేష్, వంగూరి సత్తయ్య, గురుచరణ్, నారాయణ, శేఖర్, మీన పాల్గొన్నారు.

కాంగ్రెస్ నుంచి సస్పెన్షన్

భూదాన్‌పోచంపల్లి : కాంగ్రెస్ పార్టీ పట్టణ కార్యదర్శి బండారు ప్రకాశ్‌రెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు పార్టీ పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే నిర్ణయాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నందున పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు.

తహసీల్దార్‌కు వినతి

బీబీనగర్: డీఎస్సీ 2024లో ఉద్యోగ నియామకాల్లో బీఈడీ అభ్యర్థులకు అన్యాయం జరిగిందని రాబోయే డీఎస్సీలో న్యాయం చేయాలని కోరుతూ బీఈడీ విద్యార్థుల సంఘం నాయకులు బుధవారం తహసీల్దార్ శ్రీధర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జక్కి నగేష్, బద్దం జ్యోతి, సోము మహేష్, అజయ్, కుమార్ పాల్గొన్నారు.

సిమెంట్ పరిశ్రమ ఏర్పాటుకు అనుమతులు ఇవ్వొద్దు

రామన్నపేట : రామన్నపేటలో సిమెంట్ పరిశ్రమ ఏర్పాటుకు అనుమతులు ఇవ్వొద్దని పద్మశాలీ సంఘం మండల గౌరవ అధ్యక్షుడు సంగిశెట్టి సుదర్శన్ డిమాండ్ చేశారు. పద్మశాలీసంఘం ఆధ్వర్యంలో బుధవారం పరిశ్రమ ఏర్పాటు ప్రతిపాదిత ప్రదేశంలో ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణ వేదిక కన్వీనర్ జెల్లెల పెంటయ్య, కో కన్వీనర్ ఎండీ రెహాన్, పద్మశాలీ సంఘం పట్టణ అధ్యక్షుడు రచ్చ యాదగిరి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎండీ జమీరొద్దిన్, మాజీసర్పంచ్ అప్పం లక్ష్మీనర్సు, జెల్ల వెంకటేష్, జెల్ల శ్రీనివాస్, కైరంకొండ నాగభూషణం పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో గ్రూపు రాజకీయాలు లేకుండా చూడాలి

భూదాన్‌పోచంపల్లి : కాంగ్రెస్‌పార్టీలో చోటు చేసుకుంటున్న గ్రూప్ రాజకీయాలపై ఎమ్మెల్యే చొరవ తీసుకోవాలని సీనియర్ నాయకుడు తడక వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలో తన అనుచరులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత కొందరూ గ్రూప్ రాజకీయాలను ప్రోత్సహిస్తూ పార్టీకి నష్టం చేకూరుస్తున్నారన్నారు. ఇదే విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం కానందున తన పదవికి రా జీనామా చేశానన్నారు. కాంగ్రెస్ పార్టీని వీడబోనన్నారు. సమావేశంలో పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్, తడక రమేశ్, మెరుగు శశికళ, భోగ విష్ణు, కొయ్యడ శ్రీనివాస్, అంకం పాండు, కుక్క కుమార్, కట్కూరి పాండు, సందీప్, నర్సింహ ఉన్నారు.

టీఆర్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం



మరుగుదొడ్లను ప్రారంభిస్తున్న నాయకులు

భూదాన్‌పోచంపల్లి : టీఆర్ ఫౌండేషన్ చేస్తున్న సేవలు అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తడక వెంకటేశం అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో టీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన మరుగుదొడ్లను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అర్బన్‌బ్యాంకు చైర్మన్ తడక రమేశ్, పద్మశాలీ మహాజన సంఘం అధ్యక్షుడు సీత శ్రీరాములు, హెచ్ఎం రాజారెడ్డి, సిరికొండ నర్సింహారావు, భారత లవకుమార్, ప్రవీ ణ్, అంకం పాండు, మెరుగు శశికళ, రాపోలు శ్రీ నివాస్, గుండు ఉప్పలయ్య, యాదగిరి పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

చౌటుప్పల్ : ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు, అధ్యాపకులు చేపట్టిన నిరవధిక కళాశాలల బంద్‌లో భాగంగా బుధవారం పట్టణ కేంద్రంలోని గాంధీపార్క్‌లలో మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో వి.రాజశేఖర్, బి.మహేందర్‌రెడ్డి, ఆంజనేయులు, బత్తుల శంకర్ పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ

భువనగిరి : భువనగిరి డివిజన్ విద్యుత్ డీఈగా సంఘం వెంకటేశ్వర్లు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు టీజీఎస్‌పీడీసీఎల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛాలు అందజేశారు. శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పారునంది భాస్కర్, సభ్యులు పేరుమాండ్ల స్వామి, శ్రీకాంత్, ఉమేష్ గుప్తా, నర్సింహ్మ, శ్రీను, మల్లేష్,గోపాల్, అయిలయ్య, రాజు ఉన్నారు.

రామన్నపేట : రామన్నపేట విద్యుత్‌శాఖ ఏడీఈగా కట్ట శ్రీకాంత్, రామన్నపేట సెక్షన్ ఏఈగా కోటేశ్వర్ రావులు బుధవారం బాధ్యతలను స్వీకరించారు. ఏడీఈ శ్రీకాంత్‌కు వివిధ కార్మికసంఘాల నాయకులు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆలె రమేష్, గంగుల సోమేశ్వర్‌రెడ్డి, చింతపెల్లి సూర్యనారాయణ, ముత్యాల భిక్షపతి, నరసింహ, లక్ష్మీనరసింహ, వెంకటేశ్వర్లు, ఎం.నటరాజ్, ఎస్‌జేపీ సైదులు, చాంద్, దేశపాక అశోక్, కొమ్ము సైదులు, పబ్బు క్రిష్ణ, మహేష్, దేవేందర్, చిన్నపాక రమేష్, దేశపాక రమేష్ పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతుల ధర్నా

రాజాపేట : మండలంలోని బేగంపేట గ్రామ రెవెన్యూ పరిధిలో గల 216 సర్వే నంబర్‌లో గల తమ భూములకు వెళ్లకుండా సాషా వెంచర్ నిర్వాహకులు అడ్డుకుంటూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపిస్తూ బుధవారం పలువురు రైతులు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. తమ భూముల్లోకి వెళ్లకుండా వెంచర్ నిర్వాహకులు అడ్డుగా గోడ నిర్మాణం చేశారని తెలిపారు. అనంతరం తమకు న్యాయం చేయాలని కోరుతూ తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు.